
మామడ : ఆరెపెల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు


దిలావర్‌పూర్ : సాంగ్వీలో..


నర్సాపూర్(జీ)లో..

# బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి నాయకుల అభ్యర్థన
- బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోలను గెలిపించాలని సూచన

నిర్మల్ అర్బన్, నవంబర్ 7 : నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం విస్తృతంగా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. బస్‌డిపో బోయివాడ కాలనీలో నాయకులు గొను గోపుల నర్సయ్య, ధర్మాజీ శ్రీనివాస్, అప్పాల మహేశ్ ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నిర్మల్ నియోజక వర్గ అభివృద్ధి ఐకే రెడ్డితోనే సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు తదితరులున్నారు.



నిర్మల్ అర్బన్ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**బీఆర్ఎస్‌లోకి 500 మంది..**

నిర్మల్ అర్బన్, నవంబర్ 7 : మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్మల్‌లోని డబుల్‌బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు దాదాపు 500 మంది యువ నాయకుడు అల్లోల గౌతం రెడ్డి, నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని అనేక హామీలను అమలు పర్చిన ఘనత కేసీఆర్‌దేనని వారు చెప్పారు. మరో సారి నిర్మల్ నియోజక వర్గ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

మామడ, నవంబర్ 7 : బీఆర్ఎస్‌తోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆరెపెల్లి గ్రామంలో మంగళవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ అరవింద్‌రావు, బీఆర్ ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయ కులు రేఖానాయక్, రాందాస్ ఉన్నారు. పొన్కల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ పస్పుల భూమేశ్వర్,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్.గంగారెడ్డి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు జీ గంగన్న, సుధాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.


నిర్మల్ అర్బన్ : బీఆర్ఎస్‌లో చేరిన డబుల్‌బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, నవంబర్ 7 : సాంగ్వీ, బన్స పల్లి, సిర్గాపూర్, దిలావర్‌పూర్ గ్రామాల్లో బీఆర్ ఎస్ నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నిర్మల్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మూడో సారి గెలిపించాలని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ కోరారు. వినోద్‌కుమార్, సాయన్న, అపిల్, దనే రవి, సప్పల రవి, తదితరులున్నారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 7 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని పల్లవి పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి సంక్షేమ పలాలు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ రాంరెడ్డి కోరారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, సర్పంచ్ రాంరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు కొండ్ర రమేశ్, గోపిడి గంగారెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఫసి, మజార్, జుబేర్,జాబీర్, శంకర్, మహేందర్, బర్కుంట గంగారాం, రాము మహిళలు పాల్గొన్నారు.

## ముగిసిన రాజశ్యామల యాగం

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 7 : లోక కల్యాణార్థం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నివాసంలో మంగళవారం మంత్రి అల్లోల దంపతులు రాజశ్యామల యాగం నిర్వహించారు. చండీహోమం, రాజశ్యామల యాగం వైదిక నియమాలను అనుసరిస్తూ రెండు రోజుల పాటు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.


రాజశ్యామల యాగంలో పాల్గొన్న మంత్రి అల్లోల దంపతులు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..


దస్తురాబాద్ : ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌తో పెద్దురూ గ్రామ నాయకులు

దస్తురాబాద్, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. దస్తురాబాద్ మండలం పెద్దూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కీలకం

దస్తురాబాద్, నవంబర్ 7 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని ఏపీడీ గోవింద్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభ, ఎంపీడీవోలు విజయ్ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓట్లు వేయవద్దు

మామడ, నవంబర్ 7 : భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆదివాసీ నాయక్‌పోడ్ తెగకు చెందిన వన్నెల అశోక్‌ను మార్చడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీకి ఎవరూ ఓట్లు వేయవద్దని తడుం దెబ్బ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. నాయక్ పోడ్‌కు చెందిన ఎవరు కాంగ్రెస్ ఓట్లు వేయవద్దని తీర్మానం చేశారు. నాయిక్ పోడ్ రాష్ట్ర కార్యదర్శి పోతారాజు శ్రీనివాస్, బొర్ర భీమేశ్, రాజారాం అశోక్, బంక సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం

ఖానాపూర్ రూరల్, నవంబర్ 7 : సత్తనపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పోలీసులు బెల్టు షాపులపై దాడి చేశారు. రూ. 22315 విలువ గల 45.4 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు

నిర్మల్ టౌన్, నవంబర్ 7 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు తమ సొంత పోలింగ్ బూత్‌ల్లో ఓట్లు వేసుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆర్డీవో కార్యాలయానికి తరలి వచ్చారు.


బ్యాలెట్ పేపర్లను తీసుకుంటున్న ఉపాధ్యాయులు

## విద్యార్థులు ప్రయోగాలపై దృష్టి సారించండి

నిర్మల్ అర్బన్, నవంబర్ 7 : విద్యార్థులు చదువుతో పాటు పాఠశాల స్థాయి నుంచే ప్రయోగాలపై దృష్టి సారించాలని డీఈవో రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్‌లోని వాసవి వరల్డ్ పాఠశాలలో మంగళవారం 31వ జాతీయ బాలల జిల్లా స్థాయి మేళాను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేళాకు జిల్లాలోని 30 పాఠశాలల నుంచి పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం సంబంధించి 90 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఇందులో నాలుగు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎన్‌సీఎస్సీ సమన్వయ కర్త శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ నారాయణ వర్మ, వాసవి వరల్డ్ ప్రిన్సిపాల్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింటు అయిన వద్లూరి భూమన్న తండ్రి:వద్లూరి ఆశన్న, వయస్సు: 69 సం॥రాలు, వృత్తి: వ్యవసాయము, ని॥3-28, మస్కాపూర్, మం: ఖానాపూర్, జిల్లా: నిర్మల్ గారి యొక్క ఒరిజినల్ విక్రయ దస్తావేజు (లింక్ డాక్యుమెంట్) నెం. 1061/1999 తేది: 20-04-1999 నా క్లయింటు మస్కాపూర్ గ్రామం నుండి ఖానాపూర్ బస్టాండ్ కు వెళ్తున్న దారిలో పోగొట్టుకోవడం జరిగినది. కావున ఇట్టి దస్తావేజు దొరికిన వారు వారం రోజుల వ్యవధిలో ఈ క్రింది చిరునామాలో ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

సం/- డి.రాజశేఖర్, న్యాయవాది
భాగ్యనగర్ కాలనీ, నిర్మల్
సెల్: 7386416668